ప్రజాశక్తి

శుక్రవారం 10 జనవరి 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఏరివేతకు ఇంటింటికీ..

- కొనసాగుతున్న పింఛన్ల పరిశీలన
- అనర్హుల తొలగింపునకు కసరత్తు
- నేరుగా రంగంలోకి దిగిన కలెక్టర్లు, అధికారులు

నరసరావుపేట మండలం లింగంగుంట్లలో మంచంలో ఉన్న లబ్ధిదారుడితో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సామాజిక పింఛన్లలో ఏరివేతకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అధికారులు ఇంటింటికి వెళ్లి పరిశీలిస్తున్నారు. తొలిదశలో తీవ్ర అనారోగ్యంతో మంచంలో ఉండి రూ.15 వేలు పింఛన్లు పొందుతున్న వారి ఇళ్లకు వెళ్లి వారి యొక్క ఆరోగ్య పరిస్థితులు వాకబు చేస్తున్నారు. గతనెల 9,10 తేదీల్లో ప్రయోగాత్మకంగా చేబ్రోలు మండలం వేజెండ్ల, మాచర్ల మండలం కంభంపాడులో పరిశీలన చేశారు. వీటి పరిశీలనలో రెండు ప్రాంతాల్లో 100 వరకు అనర్హులను గుర్తించారు. ఈనేపథ్యంలో మిగతా పింఛను దారులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

గుంటూరు జిల్లాలో గత నెల 30న విడుదల చేసిన జాబితా ప్రకారం 2,54,610 మంది, పల్నాడు జిల్లాలో 2,74,209 మంది పింఛను దారులు ఉన్నారు. గత మార్చి 31 నాటికి వైసిపి ప్రభుత్వ హయంలో గుంటూరు జిల్లాలో 2,61,598 మంది పింఛను దారులు ఉండగా పల్నాడు .జిల్లాలో 2,83,119 మంది లబ్ధిదారులు ఉండగా వేర్వేరు కారణా ల వల్ల ఈ సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఇప్పటికే పలువురు అనర్హులు పింఛన్లు పొందుతు న్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు చేరాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వం పలు మార్గదర్శకాలు జారీ చేసింది. దశలవారీగా అనర్హులును గుర్తించేందుకు అధికారులు నేరుగా ఇళ్లకు వెళ్లాలని ఆదేశించింది. ఇందులో భాగంగా మంచంలో ఉన్న వారిని ప్రస్తుతం పరిశీలన చేస్తున్నారు. ఆ తరువాత వికలాంగులు, వృద్ధులు, వితంతులతో పాటు వివిధ తరగతులకు చెందిన వారిని పరిశీలన చేయనున్నారు.

సిఎం చంద్రబాబు ఈనెల 1వ తేదీన నరసరావుపేట మండలం యల్లమందలో పింఛన్ల పంపిణీ 2లో

నేడు గుంటూరుకు సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మెగా ప్రాపర్టీ షో ప్రారంభోత్సవానికి సిఎం చంద్రబాబు శుక్రవారం గుంటూరుకు వస్తున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ గురువారం పరిశీలించారు. నెరేడ్‌కో ఆధ్వర్యంలో శురక, శని, ఆదివారాల్లో చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో జరగనున్న ప్రాపర్టీషోను సిఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. సభా ప్రాంగణంలో సిబ్బందితో ఎస్‌పి సమీక్షించారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్‌లోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో గల హెలిపాడ్ నుండి చేబ్రోలు హనుమయ్య కంపెనీలోని సభా ప్రాంగణం వరకు పివిఐపి వచ్చే మార్గంలో విధి నిర్వహణపై ఆదేశాలు జారీ చేశారు. అదనపు ఎస్‌పిలు సుప్రజ, హనుమంతు, డిఎస్‌పిలు పాల్గొన్నారు.

బందోబస్తుపై పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ సతీష్‌కుమార్

వేదపాఠశాల విద్యార్థి ఆత్మహత్యతో కలకలం

ప్రిన్సిపాల్ తీరుపై ఆరోపణలు - పోలీసులకు అర్చకుల ఫిర్యాదు - 2 లో

నేటి నుండి సంక్రాంతి సెలవులు 2 లో

నేటి నుండి సంక్రాంతి సెలవులు

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు శుక్రవారం నుండి సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జనవరి 10వ తేదీ నుండి 19వ తేదీ వరకూ సెలువులు ఉంటాయని, 20వ తేదీన పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. మిషనరీ పాఠశాలలకు 11వ తేదీ నుండి 15వ తేదీ వరకూ సెలవులు ఉంటాయని, 16వ తేదీన పున:ప్రారంభం అవుతాయని తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఈ సెలవులను అమలు చేయాలని స్పష్టం చేశారు.

ప్రధానోపాధ్యాయులకు షోకాజులు

గుంటూరులోని పాతబస్టాండ్ వద్ద పరీక్షా భవన్‌లో ఈనెల 7న జరిగిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బిగినర్స్ సమావేశానికి గైర్హాజరైన వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి గురువారం షోకాజు నోటీసులు జారీ చేశారు. అనుమతి లేకుండా గైర్హాజరైన సిరిపురం, నల్లపాడు, ముట్లూరు, నూతక్కి, పెనుమాక, అంగలకుదురు జెడ్పీ హైస్కూళ్ల ప్రధానోపాధ్యా యులు, యర్రబాలం ఎంపిపిఎస్ హెచ్‌ఎంలను వివరణ కోరుతూ షోకాజులు జారీ చేశారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు వారి అకౌంట్లలో స్కౌట్స్ అండ్ గైడ్స్ నిమిత్తం డబ్బులు జమైనా సమావేశానికి ఎందుకు హాజరు కాలేదో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

ఏరివేతకు ఇంటింటికీ..

సందర్భంగా నిర్వహించిన బహిరంగసభలో అనర్హుల పింఛన్లు తొలగిస్తామని ప్రకటించారు. ఆవెంటనే పింఛన్ల పరిశీలనకు ఈనెల 3న ఉత్తర్వులు వచ్చాయి. ఆరోతేదీ నుంచి పింఛన్ల పరిశీలన జరుగుతోంది. నేరుగా జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖతో పాటు వివిధ శాఖల అధికారులు పరిశీలనలో పాల్గొంటున్నారు. గుంటూరు జిల్లాలో వారంలో ఒక మూడు రోజులపాటు పింఛన్ల పరిశీలన చేస్తున్నారు.జిల్లాలో మొత్తం 702 మంది మంచంలో ఉండి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలపై పింఛన్లు పొందుతున్నట్టు గుర్తించారు. పల్నాడు జిల్లాలో కలెక్టర్ అరుణ్‌బాబు స్వయంగా మంచంలో ఉన్న పేషెంట్ల ఇళ్ల వద్దకు వెళ్లి పరిశీలిస్తున్నారు. జిల్లాలో మొత్తం 1035 మంది ఇళ్లకు వెళ్లి అధికారులు పరిశీలన చేస్తున్నారు.

మంచంలో ఉన్నట్టు గతంలో పింఛన్లు పొందినా ఆ తరువాత కొంతమంది ఆరోగ్యం మెరుగుపడినా రూ.15 వేలు పింఛన్లు పొందుతున్నట్టు కొంత మందిని గుర్తించారు. రెండో విడతగా వికలాంగుల పింఛన్లను పరిశీలన చేయనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. వికలాంగుల్లో 40 శాతం నమోదు చేయించుకుని ఎక్కువ మంది పింఛన్లు పొందుతున్నారనే ఫిర్యాదులపై విచారణ జరపనున్నారు. కనీసం 60 శాతం వైకల్యం ఉంటేనే పింఛన్లు ఇవ్వాలన్న నిబంధన తేవాలని ప్రభుత్వానికి కొంత మంది అధికారులు సూచించినట్టు తెలిసింది. అంతేగాక పలువురు పింఛను దారులు ఉద్యోగాలు చేసుకుంటూ పింఛన్లు పొందుతున్నారని వీరి జాబితాను పరిశీలించాలని నిర్ణయించినట్టు తెలిసింది. 50 శాతం వైకల్యం తక్కువగా ఉన్న వారికి మరో సారి సదరం ధ్రువపత్రం పొందాలని లబ్ధిదారులకు సూచించనున్నట్టు తెలిసింది. అలాగే వితంతువులు కొంత మంది మళ్లీ వివాహం చేసుకుని పింఛన్లు పొందుతున్నారని, భర్తను వదిలివేసినట్టు ఒంటరి మహిళలు కూడా కొంత మంది అనర్హులు ఉన్నారని అధికారులు అంతర్గత పరిశీలనలో వెల్లడయిందని తెలిసింది. ఒంటరి మహిళలుగా 50 ఏళ్ల దాటిన అవివాహితులు లేదా పునర్ వివాహం చేసుకుని విడాకులు తీసుకున్న వారు మాత్రమేనేని అధికారులు చెబుతున్నారు. కోర్టు నుంచి విడాకులు పొందిన వారినే గుర్తిస్తారంటున్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్ : పొన్నూరు న్యాయవాది బేతాళ ప్రకాశరావును అక్రమంగా అదుపులోకి తీసుకొని కొట్టిన పొన్నూరు సీఐ ఎస్ఐ తో పాటు కొందరు పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా కోర్టు వద్ద న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జి.శాంతకుమార్, టి.ఆనంద్ శ్రీనివాసరావు, గీతావాణి, మస్తాన్ వలి, కాలే దేవదాసు, సన్నీ, అనొల్, కాలేషా భేగ్ లు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ ఘటనపై ఈ ఘటనపై న్యాయవాది బేతాళ ప్రకాష్ రావుకు మద్దతుగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా బాయ్ కాట్ మరియు రిలేనిరాహార దీక్ష చేస్తామని గుంటూరు జిల్లా బార్ అసోషషన్ల ఫెడరేషన్ చైర్మన్ వెంకటరెడ్డి తెలిపారు.

వేదపాఠశాల విద్యార్థి ఆత్మహత్యతో కలకలం

ప్రిన్సిపాల్ తీరుపై ఆరోపణలు

పోలీసులకు అర్చకుల ఫిర్యాదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మృతుడు సాయిశివ సూరజ్ (ఫైల్)

మృతుని కుటుంబీకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కోటప్పకొండ శైవక్షేత్రం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో నడిచే వేద పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపుతోంది. ఈ పాఠశాలలో ఆగమం శాస్త్రం 4వ ఏడాది చదువుతున్న ఏలూరు జిల్లా కైకలూరు మండలం భుజబాల పట్నం గ్రామానికి చెందిన శివశ్రీ, ఛాయకుమారి దంపతుల కుమారుడు సాయి శివ సూరజ్ (16) తన హాస్టల్ గదిలో ఉరేసుకుని మృతిచెందడం గురువారం వెలుగు చూసింది. తోటి విద్యార్థులతో స్నేహంగా మెలిగే విద్యార్థి, బుధవారం రాత్రి కూడా భోజనం అనంతరం ఇతరులతో సాధారణంగా మాట్లాడిన విద్యార్థి తన గదిలో నిద్రకు ఉపక్రమించాడు. గురువారం తెల్లవారుజామున ఉరికి వేళ్లాడుతుండడాన్ని గమనించిన తోటి విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు.

మరోవైపు శ్రీ వేంకటేశ్వర విద్యాపీఠం వేద పాఠశాల హాస్టల్లో విద్యార్థి ఆత్మహత్యకు పాఠశాల ప్రిన్సిపాల్ కోట కృష్ణమూర్తి వేధింపులు కారణమనే ఆరోపణలు వస్తున్నాయి. ఇందుకు అనుగుణంగానే కోటప్పకొండ ఆలయ ప్రధాన అర్చకులు అప్పయ్య గురుకుల్, ఇతర అర్చకులు, బ్రాహ్మణసంఘం పెద్దలు నరసరావుపేట రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రిన్సిపాల్ ప్రవర్తన సరిగా ఉండదని, మూణ్ణెల్ల కిందట ఒ విద్యార్థినిని చితకబాదాడని చెబుతున్నారు. దీనికితోడు హాస్టల్ నిర్వహణ సరిగా లేదని, భోజనం కూడా సరిగా పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

ఇదిలా ఉండగా నరసరావుపేటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో విద్యార్థి మృతదేహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సందర్శించి నివాళు లర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేయిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విద్యార్థి మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. తల్లిదండ్రులను పరామర్శించారు. ఆత్మహత్య బాధాకరణమని, అయితే అతనికి మతిస్థిమితం లేకుండా ఆత్మహత్య చేసుకున్నాడంటూ చెప్పాలని తల్లిదండ్రులను పోలీసులు ఒత్తిడి చేయడం దారుణమన్నారు. మానసిక స్థితిపై ఏమైనా అనుమానాలుంటే అది వైద్యులు నిర్ధారించాలేగాని పోలీసులు ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. దీనిపై విచారణ చేసి వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇంతకు ముందు పనిచేసిన ప్రిన్సిపాల్ వెంకటరామశర్మ చాలా బాగా పనిచేశారని, కొన్ని నెలల క్రితం వచ్చిన ప్రస్తుత ప్రిన్సిపాల్ ప్రవర్తన సరిగా లేదని టిటిడి బోర్డు దృష్టికి పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు తీసుకెళ్లారని, దీనిపై విజిలెన్స్ కమిటీ వచ్చి విచారణ చేసి నివేదించినా టిటిడి బోర్డు సభ్యులు స్పందించలేదని విమర్శించారు. హాస్టల్లో విద్యార్థులకు సరిగా భోజనం పెట్టడం లేదని, విద్యార్థుల నుండి హాస్టల్ సిబ్బంది డబ్బులు వసూలు చేసి బెట్టింగ్ ఆడుతున్నారని, వారికి ప్రిన్సిపాల్ సహకరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

అర్హులైన అంగన్వాడీ హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అర్హులైన అంగన్వాడీ హెల్పర్లకు వర్కర్లుగా ప్రమోషన్లు ఇవ్వకుండా, రాజకీయ వేధింపులతో ఇబ్బందులు పెట్టడం సరికాదని, దీనిపై పోరాటం చేస్తామని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి అన్నారు. నాదెండ్ల ప్రాజెక్ట్, గణపవరం సెక్టార్ ఎస్‌సి 14,15 అంగన్వాడీ సెంటర్‌లను ఒకే కేంద్రంలో నడుపుతున్నారని, సెంటర్‌లో వర్కర్ పోస్ట్ ఖాళీగా ఉండగా అదే సెంటర్‌లో హెల్పర్‌గా పని చేస్తున్న జొన్నలగడ్డ రాణికి అన్ని అర్హతలూ ఉన్నా వర్కర్ పోస్ట్ భర్తీకి సిడిపిఒ నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. దీనిపై రాణి కోర్టును ఆశ్రయించగా కోర్టు రాణికి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, అయినప్పటికీ అధికారులు రాజకీయ జోక్యంతో అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. దీనిపై జాయింట్ కలెక్టర్‌ను కలిసి విన్నవించామన్నారు. రాజకీయ కారణాలు అని చెబుతున్న సిడిపిఒ ఆ కారణాలు పూర్తిగా వివరిస్తే దానికి పరిష్కార మార్గం కూడా తాము చూపుతామన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ అమలు చేయకుండా రాజకీయ కారణాలతో అధికారులు నిర్లక్ష్యం చేయడం వేధింపులకు పాల్పడడం తగదన్నారు. 42 రోజుల పాటు అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం మరింత మెరుగ్గా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పి.వెంకటేశ్వర్లు, జి.సావిత్రి, టి.లావణ్య, రాణి, ఏలియా, జీవరత్నం, అన్నమ్మ, పుల్లయ్య పాల్గొన్నారు.

జెఎన్‌టియు క్రికెట్ జట్టుకు 'తిరుమల' విద్యార్థి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జెఎన్‌టియు కాకినాడ క్రికెట్ జట్టుకు తమ కళాశాల విద్యార్థి ప్రియతమ్ ఎంపికైనట్లు తిరుమల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ తెలిపారు. నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డలోని కలశాలలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ విశ్వవిద్యాలయంలో ఈనెల 16 నుండి నుండి 21వ తేదీ వరకు జరగనున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీల్లో కాకినాడ జెఎన్‌టియు జట్టుకు ప్రియతమ్ ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. ప్రియతమ్‌ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, పీడీ హనుమంతరావు, జి.ఆంజనేయులు, అధ్యాపకులు అభినందించారు.

ఇండస్ ఫుడ్ ఎగ్జిబిషన్‌లో తెనాలి డబల్ హార్స్

ఢిల్లీలో ఈనెల 10 వరకు జరగనున్న ప్రదర్శన

ఇండస్ ఫుడ్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న తెనాలి డబల్ హార్స్ బృందం

ప్రజాశక్తి తెనాలి

ఇండియా ఎక్స్‌పోజిషన్ మార్ట్‌లో జరిగిన అతిపెద్ద ఫుడ్ ప్రాసెసింగ్, ఎగుమతి-కేంద్రీకత వాణిజ్య ప్రదర్శన, ప్రతిష్టాత్మకమైన ఇండస్ ఫుడ్ ఫెస్టివల్ 2025లో తెనాలి డబుల్ హార్స్ సత్తా చాటింది. దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 8 నుంచి 10 వరకు జరిగే ప్రదర్శనలో డబల్ హార్స్ ఆహార ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది. ప్రపంచ ఆహార ఆవిష్కరణలు, భాగస్వామ్యాలను అన్వేషించడానికి 1800 ఎగ్జిబిటర్లు పాల్గొనగా 5000 మందికి పైగా అంతర్జాతీయ కొనుగోలుదారులు ఈ ఎగ్జిబిషన్లో సందడి చేయనున్నారు. దాదాపు 20 దేశాల నుండి ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలను ఈ ప్రీమియర్ ఈవెంట్‌లో చేర్చారు. ఈ సందర్భంగా డబుల్ హార్స్ గ్రూప్ సిఎమ్‌డి మునగాల మోహన శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆహారం యొక్క నాణ్యత, సంప్రదాయ రుచులను ప్రపంచానికి అందించేందుకు ఈ వేదిక దోహదపడుతుందన్నారు. సంప్రదాయం, ఆరోగ్యం పట్ల ఎంతో నిబద్ధతను ప్రదర్శించే భారతీయ గ్రామీణ ఆహార సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేయడానికి ఇండస్ ఫుడ్ ఫెస్టివల్ అసాధారణమైన వేదికగా చెప్పారు. తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ రెండేళ్లుగా ఇండస్ ఫుడ్‌లో గర్వించదగిన భాగస్వామ్యాన్ని కలిగి ఉందన్నారు. ఈ అంతర్జాతీయ ప్లాట్‌ఫారం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య స్పృహ కలిగిన వినియోగదారులు, ఆహార ప్రియులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఇండస్ ఫుడ్‌కు హాజరైన వారందరినీ భారతదేశ గ్రామీణ ఆహార వారసత్వం యొక్క నాణ్యతను అనుభవించడానికి, పోషక-ఆధారిత ఉత్పత్తుల యొక్క విస్తత శ్రేణిని అన్వేషించడానికి వారి స్టాల్‌ను సందర్శించాలని తెనాలి డబల్ హార్స్ ఆహ్వానిస్తుందని చెప్పారు.

ఇండస్ ఫుడ్ ఎగ్జిబిషన్ లో తెనాలి డబుల్ హార్స్ స్టాల్

12న కౌండిన్య ట్రస్టు ద్వారా ఉపకారవేతనాలు

చైర్మన్ డాక్టర్ ఇ.వి.నారాయణ

మీడియాతో మాట్లాడుతున్న డాక్టర్ నారాయణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 19వ ఉపకార వేతన ప్రదానోత్సవంను ఈ నెల 12వ తేదీ ఆదివారం పెదకాకాని మండలం వెనిగండ్లలో నిర్వహిస్తున్నటు ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ ఇ.వి.నారాయణ తెలిపారు. బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాలలో 10వ తరగతి నుండి పిహెచ్.డి వరకు ప్రతిభ గల 555మంది పేద, మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ. 22 లక్షల ఉపకార వేతనాలను అందిస్తున్నామన్నారు. కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు 7 వేలమంది విద్యార్థులకు రూ. 2 కోట్ల 10లక్షల రూపాయలను ఉపకార వేతనంగా ఇచ్చామన్నారు. ఈనెల 12న నిర్వహించే ఉపకార వేతన ప్రదాన ఉత్సవ సభలో ముఖ్యఅతిథిగా జస్టిస్ అమర్నాథ్ గౌడ్ పాల్గొంటారన్నారు.

సి.ఎ విద్యార్థి రిషబ్ ఒస్వాల్‌కు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇటీవల ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెటెడ్ ఎకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన సిఏ ఫైనల్ ఫలితాల్లో ఆల్ ఇండియా ఫస్టు ర్యాంకు సాధించిన ఆర్, రిషబ్ ఒస్వాల్‌ను గుంటూరు మాస్టర్ మైండ్స్ అడ్మిన్ అడ్వయిజర్ మట్టు మల్లి మోహన్ గురువారం బ్రాడీపేట సరస్వతి బ్రాంచి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. రూ.లక్ష చెక్కు బహూకరించారు. ప్రతిభ కనబర్చిన రిషబ్ ఒస్వాల్‌ను అభినందించారు. సిఏలో కామర్సు విభాగానికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. ప్రతి ఏటా మూడు సార్లు జరిగే సిఏ పరీక్షలలో 40 నుంచి 45 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారని మట్టుపల్లి మోహన్ తెలిపారు. సన్మాన గ్రహీత రిషబ్ ఒస్వాల్ మాట్లాడుతూ తనను ప్రోత్స హించిన మాస్టర్ మైండ్స్ విద్యా సంస్థకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన వేమన పద్య పఠన పోటీలు

విజేతలకు బహుమతులు అందచేస్తున్న కోటి సత్యనారాయణ తదతరులు

ప్రజాశక్తి-గుంటూరు : ఛాందస భావాలకు తొలి అడ్డుకట్ట వేసిన ప్రజాకవి వేమన జయంతిని పురస్కరించుకుని స్థానిక గుంటూరు నగర పాలక సంస్థ పవర్‌పేటలోని ప్రాథమికోన్నత పాఠశాలలో వేమనఫౌండేషన్, అనంత పురం వారి ఆధ్వర్యంలో వేమన పద్య పఠన పోటీలు నిర్వహిం చారు. 31 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొని చక్కటి ప్రతిభ కనిపించారని, న్యాయ నిర్ణీతగా వ్యవహరించిన రచయిత అనిల్ కుమార్ దార్వేముల తెలియచేశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఎన్.కోటిసత్యనారాయణ జ్ఞాపికలు, పతకాలు, పుస్తకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎపి హంస క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు : ఎపి హెల్త్ అడ్మినిస్ట్రేషన్ అండ్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (హంస) జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.నాగవర్ధన్, సిటీ సెక్రెటరీ ఐ.శ్రీనివాస్, మహిళా విభాగం సెక్రెటరీ ఝాన్సీరాణి, శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ప్రశాంతి, కుమారి, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

తెలుగుతోపాటు ఇంగ్లీష్‌నూ కొనసాగించాలి

ప్రజాశక్తి-గుంటూరు : తరతరాలుగా విద్యకు విజ్ఞానానికి దూరంగా నెట్టబడిన పేద వర్గాలకు ఇంగ్లీషు విద్యను దూరం చేసే కుట్రను మానుకోవాలని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అన్నారు. గురువారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాతృభాష కావాలి, అభివృద్ధి చెందటానికి ఇంగ్లీషు బోధన కూడా అవసరమనే కరపత్రాలను దళిత బహుజన ప్రజా సంఘాల ప్రతినిధులతో ఆవిష్కరించారు. పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ గత నెల డిసెంబర్ 28, 29 తేదీలలో విజయవాడలోని కేబీఎన్ కళాశాలలో జరిగిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఇంగ్లీష్ మీడియం రద్దు చేయాలని, జీవో 85ని ఆపేయాలని తీర్మానం చేయడమే కాకుండా ప్రభుత్వానికి కూడా తమ విజ్ఞప్తిని పంపించారని, ఈ తీర్మానం దళిత బహుజన బడుగు బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగుతోపాటు, ఇంగ్లీషు మీడియంను కూడా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు గంటా ప్రభుదాస్, సాధు మాల్యాద్రి, డెన్నిస్ రాయ్, పాటిబండ్ల కోటేశ్వరరావు, జిఆర్ భగత్ సింగ్, నల్లపు నీలాంబరం పాల్గొన్నారు.

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1162/ 2019

Between:
State Bank of India, SMEC, Guntur (Previously State Bank of Mysore, Guntur amalgamated into State Bank of India) Rep. by its Chief Manager ....Plaintiff
And
M/s.Venkateswara Agros Rep. by its Prop. ..... Defendant
To.
M/s.Venkateswara Agros Rep. by its Prop. Kota Subba Rao, S/o.Narasimha Rao, having its Business at #20-12-77, Gunta Factory Road, Sangadigunta, Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:11-02-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:11-02-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద నగర్, గుంటూరు.

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 971/ 2023

Between:
State Bank Of India,Rep.by it's Deputy Branch Manager,Main Branch ,Kannavari Thota,Guntur....Plaintiff
And
Gudipati Praveen ..... Defendant
To.
Gudipati Praveen, S/o.Prem Kumar, R/o.# 26-24-22C, Opp. Vijaya Lakshmi Theatre, Guntur 522004.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:10-02-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:10-02-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద నగర్, గుంటూరు.

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1727/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,Rep.by it's Chief Manager....Plaintiff
And
Pavuluri Suresh Babu ..... Defendant
To.
Pavuluri Suresh Babu, Prop. Sai Dairy Parlour, S/o. Koteswara Rao,R/o. Door No. 5-69-64/1, 6/19, Brodiepet, Guntur .

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:20-02-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:20-02-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద నగర్,
గుంటూరు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం అబ్బరాజుపాలెం గ్రామ నివాసి అయిన లేళ్ళ ప్రమీల భర్త జయరామిరెడ్డికి చెందిన అబ్బరాజుపాలెం గ్రామంలో (పెదకూరపాడు రెవెన్యూలో వున్న) సర్వేనెంబర్ 672-A1 గల మరియు డాక్యుమెంట్ నెంబర్ 672/2008 గల ఒరిజినల్ డాక్యుమెంట్లు 30-12-2024న అబ్బరాజుపాలెం నుండి పెదకూరపాడు బస్సులో వెళుతుండగా మార్గమధ్యంలో పోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు
లేళ్ళ ప్రమీల
అబ్బరాజుపాలెం గ్రామం
సెల్ : 8374422384

చిలకలూరిపేట పురపాలక సంఘం

Roc.No. 370/Works/2022/E1 **Date:08.01.2025**

E-Procurement Notice

1. Number of Works: 1 (New) **2. Estimate Contract Value : 1023705/-**
2. Name of Work: - Providing CC road beside of SBI main branch south side road in gandhiplet Chilakaluripet Municipality under General funds
3. Bid Document Download Start Date: 08.01.2025 11.00 AM
4. Bid Document Download End Date: 22.01.2025 4.00 PM
5.Bid Submission closing date: 22.01.2025 4.30 PM
II 1.Number of Works: 2 (Recall) **2. Estimate Contract Value: 5,59,494/-**
Name of Work: - Repair to Municipal office buildings and council hall and providing CC drain bondilipalem 25th ward in Chilakaluripet Municipality
3. Bid Document Download Start Date: 08.01.2025 11.00 AM
4. Bid Document Download End Date: 17.01.2025 04.00 PM
5. Bid Submission closing date: 17.01.2025 4.30 PM
6. Name and address of the office: Sri.P.Srihari Babu, Commissioner,
Chilakaluripet Municipality
Phone: 08647-253994, 9849906585
For other details Visit: https://tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner
Chilakaluripet Municipality

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ.నెం.552/2022 ఓ..యస్.నెం.409/2015

బిట్వీన్ :
పేరుబోయిన లూర్దమ్మ మరియు ఇతరులు ..... పిటీషనర్/వాది
వర్సెస్
పేరుబోయిన సింగరయ్య @ నరసింహారావు మరియు ఇతరులు ....రెస్పాండెంట్సు/ ప్రతివాదులు
ఆర్-6 తల్లపనేని నాగేశ్వరరావు, తండ్రి మస్తాన్, అన్నవరం గ్రామము, రొంపిచర్ల మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు వాజ్యంలో వాది మీపై ఇందలి పిటీషన్ను/దావాను దాఖలు చేయగా శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఇందలి 6వ ప్రతివాది అయిన మీకు నోటీసులు పంపిననూ తీసుకోనక కాలయాపన చేయుచున్నందున పై తెలిపిన శ్రీ కోర్టువారు ఇందలి ప్రతివాదికి ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసును ఆర్డరు వేసియున్నారు. కావున 6వ ప్రతివాది హాజరు నిమిత్తం ది.23-01-2025న వాయిదా వేసియున్నారు. ఆ రోజున మీరు గాని మీ వకీలు ద్వారాగాని పై కోర్టు వారి ఎదుట ఉ॥ 10.30 గం.లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ యొక్క ప్రకటన/ నోటీసు ద్వారా తెలియజేయు నిమిత్తం ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

వాయిదా : ది.23-01-2025

శ్రీకోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన వేయడమైనది.

జి.వి.సుబ్రహ్మణ్యం,
యన్.వి. నాగరాజు,
న్యాయవాదులు
అరండల్ పేట, నరసరావుపేట.

ఇంటి పన్ను పేరు మార్పు కొరకు బహిరంగ ప్రకటన.

తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి, రాజమండ్రి, దానవారి పేట, డోర్ నెం 46-19-11/A కాపురస్తుడు లేటు నున్నం రోశయ్య గారి కుమారుడు నున్నం సాంబ శివ రావు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క క్లయింట్స్ అయిన 1) సున్నం సాంబ శివ రావు, 2) సున్నం రోశయ్య గారు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామ నివాసి అయిన యడవల్లి చిదంబరం గారి కుమారుడు 1.యడవల్లి రాజశేఖర రావు వారి కుమార్తె 2. యడవల్లి సౌజన్య గార్ల వద్ద విక్రయ దస్తావేజు ద్వారా సంక్రమించినది. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, మంగళగిరి సబ్-రిజిస్టరు, పెదవడ్లపూడి గ్రామం లో గల డోర్ నెం 1-540/1, సర్వే నెం 88/1 లో చ.గ 259.75 లు స్థలము లో ఆర్.సి.సి.డాబా, గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే కలదు. సదరు డాక్యుమెంట్ నెం 9148/2007, ది.04-10-2007S.R.O మంగళగిరి వద్ద రిజిస్టర్ కాబడినది.

సదరు ఆస్తికి షెడ్యూల్ వివరాలు :-
తూర్పు : యడవల్లి సౌజన్య గారి స్థలము హద్దు
దక్షణం: సయ్యద్ ఖాసిం వగైరాలు ఆస్థి హద్దు
పడమర : పంచాయతీ బజార్ హద్దు
ఉత్తరం : గ 4 లు వెడల్పు గల జాయింట్ బాట హద్దు
ఈ హద్దులు మధ్య చ.గ 259.75 లు లేక చ.మీ 218.19 స్థలము మాత్రమే.

సదరు ఇంటి పన్నులో నా క్లయింట్ అయిన నున్నం సాంబ శివ రావు యొక్క పేరుకి బదులుగా సున్నం వెంకట పూర్ణ ప్రసాద్ అని పెదవడ్లపూడి గ్రామా పంచాయతీ నందు నమోదు అయినది. సదరు ఇంటి పన్ను అస్సేస్మేంట్ నెం 1023028403. సదరు స్థలములో ఆర్.సి.సి.డాబా, గ్రౌండ్ ఫ్లోర్ ఇంటికి నా యొక్క క్లయింట్ అయిన నున్నం సాంబ శివ రావు గారు ఇంటి పన్ను పేరు మార్పు కొరకు మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ కమిషనర్ గారికి అర్జీ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైన ఏవిధమైన ఏమైన ఆక్షేపణలు ఉన్నచో 14 రోజులు గడువు లోగా ఈ క్రింది అడ్రెస్స్ నకు తెలియపరచగలరు.

మంగళగిరి,
తారీఖు 09-01-2025

బుల్లా చందు. B.Tech., B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B.
అడ్వకేట్ & నోటరి, గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం: 5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా.
సెల్: 9394076578

CHANGE OF NAME

I, Kurapati Suseela (Old Name) doing House wife, resident of Door No. 3-8-35/1, Near Paturu Shivalayam, Narasaraopet Town, Palnadu Dist. A.P. 522 601. I has changed my name to **KURAPATI VENKATA LAKSHMI SUSHEELA** (new name) here after my name is known as **KURAPATI VENKATA LAKSHMI SUSHEELA**

IN THE COURT OF THE MOTOR ACIDENTS CLAIMS TRIBUNAL, (I ADDL. DISTRICT JUDGE AT: KHAMMAM
MATOP NO 150/2024

Between:
Bachalakura harish .... Claim petitioner
And
1)vemula noel joseph
2)amarthaluri raja kumari
..... Respondents
To
Respondents
1)vemula noel joseph, s/o,daniel. Age, 27 years occ, driver. Of tata nexon. Car bearing no AP 39 QG 9421,r/o h. No. 61-23-9/1,saibaba road, ramalingeswara nagar, Undavalli village, Tadepalli mandal, Guntur district, A. P
2)Amarthaluri raja kumari, w/o daniel, age, 55 years occe, owenr of tata nexon car AP 39 QG 9421,R/o. H. No 3-68/1undavalli village, tadepalli mandal, guntur district. A.P

NOTICE

Take Notice that the above named claim petitioner have filed the above O.P. against the respondents claiming compensation. the above case is stands posted to 27 --01-2025 for your appearance.Therefore, you are here by directed to appear before the Hon'ble court on 27- 01-2025 at about 10.30 A.M in person or through an advocate without fail. Filing which the matter will be decided ex-parte against you.

//By order of the court //
TALLA VENKATANARAYANA
Advocate, Khammam

పురపాలక సంఘ కార్యాలయము, సత్తెనపల్లి

ఆర్.ఓ.సి.నెం.113/2021/ఎ1 **తేది. 09-01-2025**

టెండర్ కమ్ బహిరంగ వేలము నోటీసు -2

సత్తెనపల్లి పురపాలక సంఘ పరిధిలో గల. మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి ఈ దిగువ తెలిపిన షాపు రూములు నిర్ణయించిన నెలసరి అద్దె పై బహిరంగ వేలమును ది.21-01-2025న మంగళవారం ఉదయం 11.00 గంటలకు మునిసిపల్ కార్యాలయము నందు మునిసిపల్ కమీషనరు గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన అధికారి వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. (1) N.T.R. మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెంబర్లు:- 3,10,11,12,13,14,18,19,20,21, 22,25,27,28,29,33,34,36,37 మరియు 39 (2) శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కాంప్లెక్స్ నందలి షాపు నెంబర్లు:- 7,8,10,16 మరియు First Floor, Second Floor Open Hall (3) శ్రీ వై.వి.రెడ్డి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం:- 8 లను బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు బహిరంగ వేలమునకు సంబంధించిన పూర్తి వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు అడిగి తెలుసుకొనవచ్చును

సం/- కొలిమి షమ్మి, కమీషనరు
సత్తెనపల్లి పురపాలక సంఘం

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సంక్రాంతి సందర్భంగా సత్తెనపల్లిలోని శరభయ్య హైస్కూల్ మైదానంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం ప్రారంభించారు. టిడిపి నాయకులు వై.రామస్వామి డి.నాగేశ్వరరావు, ఎ.నాగేశ్వరరావు, వి.అజయ్ కుమార్ జిల్లా ఖోఖో అసోషియేషన్ కార్యదర్శి డి.కోటేశ్వరరావు, కె.శంకరరావు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్ థియేటర్ కోసం కృషి

సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం నిర్వహించగా ఎమ్మెల్యే అధ్యక్షత వహించి మాట్లాడారు. వంద పడకల భవనాన్ని త్వరగా పూర్తయ్యేందుకు చర్యలు చేపడతానని అన్నారు. కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు కోసం మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు, అభివద్ధి కమిటీ సభ్యులు ఎస్.మణికంఠ, డాక్టర్ అరుణ కుమారి, వై.లక్ష్మీ తులసి, జె.రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక ప్రజావేదిక

రూ.2 లక్షల 3 వేలు రికవరీకి పీడీ ఆదేశం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : ఉపాధి హామీ కింద సత్తెనపల్లి మండలంలో 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి 31 వరకు రూ.15 కోట్ల 6 లక్షల 8210 నిధులతో చేసిన 1397 పనులకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ బి.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డ్వామా పీడీ ఎం.సిద్ధలింగమూర్తి హాజరై మాట్లాడారు. రూ.రెండు లక్షల మూడు వేలు అవకతవకలకు జరిగినట్లు నిర్ధారించి ఫీల్డ్ అసిస్టెంట్లు నుండి రికవరీ చేయాలని ఆదేశించారు. ఎపిఒ వెంకట నారాయణ, ఏపిఒ విజయకుమారి, ఎస్ఆర్పీ లోకేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దాచేపల్లి : మండలంలోని కేసానుపల్లిలో గ్రామ సభ నిర్వహించారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ జెఎస్ రాజు, జిల్లా రిసోర్సెస్ పర్సన్ బి.కీమా నాయక్, ఏపీ డి.మల్లికార్జునరావు, టిఎలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో చాణక్య అకాడమీ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - వినుకొండ : హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల జరిగిన స్కేటింగ్ పోటీల్లో వినుకొండలోని చాణక్య అకాడమీకి చెందిన 14 పాల్గొనగా 12 మంది పతకాలు సాధించారని అకాడమీ డైరెక్టర్ కంచర్ల నాగార్జున తెలిపారు. ఈ మేరకు పతకాలను తల్లిదండ్రుల సమక్షంలో స్కేటర్లకు ప్రదానం చేశారు. సంక్రాంతి సెలవుల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు.

సంక్రాంతి సంబరాల్లో రైతులకు సత్కారం

ప్రజాశక్తి - వినుకొండ

సంక్రాంతి సందర్భంగా జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో గురువారం వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా వినుకొండలోని శ్రీరామ పబ్లిక్ స్కూల్లో చిన్నారుల వేషధారణలు, కోలాటాలు, గంగిరెద్దుల విన్యాసాలు కోలాహలంగా నిర్వహించారు. పల్లె జీవన విధానం తెలిపే వివిధ ఆకృతులు విశేషంగా ఆకర్షించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మండల వ్యవసాయ విస్తరణ అధికారి రామారావు మాట్లాడుతూ రైతు కష్టపడితేనే మనం బాగుంటున్నామని, కానీ రైతు నష్టపోతున్నాడని చెప్పారు. ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. ఉత్తమ రైతు పురస్కారాలు అందుకున్న వారు కామినేని వెంకటేశ్వర్లు, దివ్య కోలు శ్రీనివాసరావు, దుగ్గెంపూడి చిన్న వెంకయ్య, ముందు వెంకట్రావు, కాల్వ సుందర్రావు, ఎలవర్తి మహేష్, దావులూరి అరుణను రామారావుతోపాటు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వి.శివకృష్ణ , రైతు నాయకులు హనుమంతురావు, ఏపూరి గోపాలరావు సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె.వి ఆర్ మోహన్‌చంద్, ప్రిన్సిపాల్ కె.రత్నకుమారి, డైరెక్టర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

స్థానిక గీతాంజలి స్కూల్ వేడుకలు నిర్వహించగా గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ వై.శేషగిరిరావు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. బొమ్మల కొలువులు, గంగిరెద్దులు, హరిదాసులు, పగటి వేషగాళ్లు, కోడి పందాలు, బతుకమ్మ ఆటలు, తోలుబొమ్మలాటలు, ఎడ్ల బండ్లు, గాలి పటాలు, పిండి వంటలు, చెరకు గడలు వంటి వాటి గురించి పిల్లలకు వివరించారు. చిన్నారులు వేసిన సంక్రాంతి ముగ్గులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.కృష్ణవేణి, కరస్పాండెంట్ వై.లక్ష్మణ కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల

స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో నందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా పట్టణ గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఎ.ఉదయభాను, పట్టణ ఇఎస్ఐ హాస్పిటల్ డాక్టర్ విష్ణువర్ధన్, శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ముగ్గుల పోటీలను తిలకించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, డాక్టర్ శివ, హరిష్ చంద్ర, స్కూల్ ఇన్చార్జిలు గౌరీ, నాగజ్యోతి, శ్రీలక్ష్మీరెడ్డి, పిఇటి అంజయ్య నాయక్‌లు పాల్గొన్నారు. శ్రీచైతన్య స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంటలు వేశారు. ఆటపాటలతో అలరించారు. ప్రిన్సిపల్ ఎ.హరిణి, హారిక, రాజేశ్వరి, మానస పాల్గొన్నారు.

రేపు ముగ్గుల పోటీలు

సంక్రాంతిని పురస్కరించుకొని వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో శనివారం మెగా ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు భవనాసి రవితేజ తెలిపారు. గురువారం స్థానిక వాసవి క్లబ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా వెండి గిన్నెను బాబు జ్యూయలరీ, రెండవ బహుమతిని శ్రీ డిజైనర్స్ అండ్ బోటిక్, మూడో బహుమతిని సంధ్య మ్యాచింగ్ సెంటర్, నాలుగో బహుమతి శ్రీసాయి రంగజ్యుయలర్స్, ఐదు కన్సిలేషన్ బహుమతులను బచ్చు హనుమంతరావు అందజేయనున్నట్లు తెలిపారు. స్థానిక 13వ వార్డులో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పోటీలు ఉంటాయన్నారు. సమావేశంలో వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ ఓరుగంటిచెన్నకేశవరావు, క్లబ్ ప్రధాన కార్యదర్శి బత్తుల వీరబ్రహ్మం, కోశాధికారి బచ్చు రాజ్‌కుమార్, ఫాస్ట్ రీజియన్ చైర్మన్ మేడం నాగేశ్వరావు, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరీవీధివెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పండుగ ప్రాధాన్యతను సెయింట్ జోసెఫ్ పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ పీటర్ పాపయ్య వివరించారు. ఫాతిమా విద్యానికేతన్ ఆల్ ఫోర్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.

ప్రజాశక్తి - దాచేపల్లి

స్తానిక ఏపీ మోడల్ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించగా మొదటి బహుమతి రైస్ కుక్కర్, రెండవ బహుమతి వాటర్ క్యాన్, మూడవ సిల్వర్ కాయిన్‌ను ప్రిన్సిపాల్ అనిల్‌రెడ్డి అందజేశారు. ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ సంక్రాంతి యొక్క పండుగ గొప్పతనం చిన్న వయసు నుండే పిల్లలకు తెలియాలని, చదువుతోపాటు పండుగల విశిష్టత, కుటుంబాల యొక్క గొప్పతనం గురించి అవగాహన పెంచుకోవాన్నారు. కార్యక్రమాల్లో ఏపీ మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ అంబటి రవికుమార్, పల్నాడు రీజనల్ ఇన్‌ఛార్జి సురేందర్, డీన్ చెన్నకేశవ, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి కనకయ్య, ప్రైమరీ ఇన్‌ఛార్జి మౌనిక, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి చైతన్య కుమారి పాల్గొన్నారు.

పనుల నిర్వహణపై మంత్రిని కలుద్దాం

నాగార్జున సాగర్ కుడికాల్వ ప్రాజెక్ట్ కమిటీ తొలి సమావేశం తీర్మానం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కాల్వ చివర భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపడతామని నాగార్జునసాగర్ కుడికాల్వ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు అన్నారు. నాగార్జున సాగర్ కుడికాల్వ ప్రాజెక్ట్ కమిటీ తొలి సమావేశం సత్తెనపల్లి జలవనరుల శాఖ అతిథి గృహంలో చైర్మన్ పులుకూరి కాంతారావు అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశానికి ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రకాశం జిల్లాలకు చెందిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు హాజరయ్యారు. మేజర్ కాల్వల చివరి భూములకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాల్వలను ఆక్రమించుకొని ప్లాట్లు వేశారని పలువురు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ అధికారులు దృష్టికి తెచ్చారు. కుడి కాల్వ పరిధిలో లస్కర్ల సమస్య తీవ్రంగా ఉందని, ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమించాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ పద్ధతిలో కాకుండా నామినేషన్ ద్వారా సాగునీటి కాల్వల మరమ్మతు పనులను సాగునీటికి సంఘాలకు ఇవ్వాలని పలువురు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో ప్రాజెక్టు కమిటీ వైస్‌చైర్మన్ ఉప్పలపాటి చక్రపాణి, బాపట్ల, ప్రకాశం, పల్నాడు, గుంటూరు జిల్లాల పరిధిలో ఉన్న 48 మంది డిసీ చైర్మన్‌లు, జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ ఎం.మురళీధం పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి : ఐద్వా

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రజలకు భారమవుతున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా కమిటీ సమావేశం స్థానిక పుతుంబాక భవన్‌లో ఎస్.దుర్గాబాయి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. రజిని మాట్లాడుతూ ధరలు వీపరీతంగా పెరిగిపోతున్నాయని, గతంలో రూ.300 వచ్చే బిల్లు ఇప్పుడు రూ.600 వస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. వైసిపి ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెట్టిస్తున్నారని ప్రశ్నించారు. సామాన్యులకు నష్టం చేసే వీటిని అందరూ వ్యతిరేకించాలన్నారు. ఐద్వా రాష్ట్ర నాయకులు గద్దె ఉమశ్రీ మాట్లాడుతూ కుటుబంలో పురుషుల ఆదాయంమంతా మద్యానికే పోతోందని, వారి ఆరోగ్యాలు దెబ్బతినడంతోపాటు పిల్లల చదువులూ పాడవుతున్నాయని చెప్పారు. మద్యం వల్ల మహిళలు హింసకు గురవుతున్నారని, రోడ్డు ప్రమాదాలూ జరుగుతున్నాయని అన్నారు. మద్యాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక ఒత్తిళ్లకు గురిచేస్తున్న మైక్రో ఫైనాన్స్‌ను కట్టడి చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ఐద్వా చేసే పోరాటాల్లో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డి.విమల, ఎం.జ్యోతి, పార్వతి, కుమారి పాల్గొన్నారు.

సుబ్బారెడ్డిని పరామర్శిస్తున్న బీవి. రాఘవులు పి మధు,పిన్నమనేని

సుబ్బారెడ్డికి బివిఆర్, మధు పరామర్శ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తాడేపల్లి పట్టణానికి చెందిన, ప్రజాశక్తి తాడేపల్లి పట్టణ విలేకరి గాదె సుబ్బారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యి, ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు, సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి. మధు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పిన్నమనేని మురళీకృష్ణ గురువారం తాడేపల్లిలోని సుబ్బారెడ్డి ఇంటికి వెళ్లి, ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తిరిగి కోలుకోవాలని, సుబ్బారెడ్డికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ సీనియర్ నాయకులు వేముల దుర్గారావు, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, గంజి శ్రీను తదితరులు ఉన్నారు.

ఇంటెల్ హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - మేడికొండూరు : తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఇంటెల్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయ కుమార్ అన్నారు. మండలంలోని పేరేచర్ల ఇంటెల్ హైస్కూల్లో గురువారము ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సాంప్రదాయాలకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని గుర్తు చేశారు. తెలుగు సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థినీ, విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. తొలుత ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులు హరిదాసుల వేషధారణలో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేసి, భోగి పళ్ళు, అనంతరం గాలిపటాలను ఎగరవేశారు. ఆటలపోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోనూరి రాణి జయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్లు, ఆయిల్ ఇంజిన్లకు పరిహారం ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-గుంటూరు : గత మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలు వరదల వలన నష్టపోయిన వ్యవసాయ మోటార్లు, ఆయిల్ ఇంజన్లు, వ్యవసాయ పరికరాలకు పరిహారం ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు కోరారు. గురువారం డిఆర్ఒకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ కౌలు రైతు, రైతు సంఘాలు పోరాడిన ఫలితంగా ఈనష్టం వెలుగు లోకి వచ్చిందని, తద్వారా రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ 2024 నవంబర్ 7న ఈ నష్టాన్ని ఎన్యుమరెట్ చేయాలని ఐదు జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు అందాయన్నారు. ఈ అంచనాకు ప్రత్యేక బాధ్యులను కేటాయించాలని డిఆర్ఒను కోరారు. ఇంతవరకు నష్టాన్ని అంచనా వేయ లేదని, నష్టాన్ని అంచనా వేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాలు, వరదల సమయంలో పంట నష్టంతోపాటు ఈవ్యవసాయ పరికరాలను కూడా తీవ్రంగా నష్టపోయి నట్లు తమ సర్వేలో తేలిందని హరిబాబు తెలిపారు.

డిఆర్ఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కావున వెంటనే జరిగిన నష్టాన్ని అంచనా వేస్తే నష్టపరిహారం కూడా త్వరగా వచ్చే అవకాశం ఉందన్నారు. డిఆర్ఒ స్పందిస్తూ వెంటనే నష్టాన్ని అంచనా వేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు యం. నాగమల్లేశ్వ రరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్, పఠాన్ ఇస్మాయిల్ ఖాన్, సిహెచ్. సురేష్ పాల్గొన్నారు.

7వ రోజుకు క్లాప్ డ్రైవర్ల సమ్మె

ప్రజాశక్తి - మంగళగిరి

ఎంటీఎంసీ క్లాప్ డ్రైవర్లకు రెండు నెలల నుండి జీతాలు చెల్లించకపోతే వారి కుటుంబాలను ఎలా పోషిస్తారని సిఐటియు గుంటూరు జిల్లా నాయకులు ఎం రవి ప్రశ్నించారు. మంగళగిరి ఏంటీఎంసీ కార్యాలయం ఎదుట గురువారం సమ్మె శిబిరాన్ని ప్రారంభించి కార్మికులకు మద్దతుగా ప్రసంగించారు. క్లాప్ డ్రైవర్లకు జీతాలు చెల్లించకుండా ఏజెన్సీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే, అధికారులు ఏజెన్సీ పై చర్యలు ఎందుకు చేపట్టడం లేదని అన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు టన్నుల కొద్ది చెత్తను పట్టణం నుండి బయటకు తరలిస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లకు జీతాలు చెల్లించే విషయంలో అధికార యంత్రాంగం, ఏజెన్సీ సాకులు చెప్పటం సరైనది కాదని అన్నారు. జీవో ప్రకారం వారికి జీతాలు చెల్లించకుండా అరాకొర జీతాలు ఇవ్వటమే కాక, అవి కూడా ఏ నెలకనెల సక్రమంగా చెల్లించకుండా నెలల తరబడి పెండింగులు పెడుతూ, ఈఎస్ఐ కార్డులు సైతం ఇవ్వకుండా డ్రైవర్లను ఇబ్బందులు పెడుతున్న ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని రవి డిమాండ్ చేశారు. ఎంటిఎంసి క్లాప్ డ్రైవర్ల న్యాయమైన ఆందోళనకు సిఐటియు గుంటూరు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారుసమస్య పరిష్కారానికి అధికారులు, ఏజెన్సీ చొరవ చూపకపోతే ఆందోళన ను ఉధృతం చేస్తామని అన్నారు.సిఐటియు పట్టణ నాయకులు వీసం జవహర్ లాల్ మాట్లాడుతూ ఎం టి ఎం సి క్లాప్ డ్రైవర్లు ఏడు రోజుల నుండి సమ్మె చేస్తున్న నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు మంత్రి లోకేష్, మున్సిపల్ మంత్రి నారాయణ లు స్పందించి క్లాప్ డ్రైవర్ల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.వారి జీతాలను 24,500 పెంచాలని కోరారు.వారికి ఈఎస్ఐ కార్డులు వెంటనే ఇవ్వాలని అన్నారు.సిఐటియు నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూస్వచ్ఛ ఆంధ్ర అని చెబుతూ, స్వచ్ఛ ఆంధ్ర కోసం పట్టణాల్లో వేస్టేజీనంత టన్నులకొద్దీ బయటకు తరలిస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. ఏంటీఎంసీక్లాప్ డ్రైవర్ల సమ్మె పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని జె.వి రాఘవులు డిమాండ్ చేశారు.ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించకపోతే క్లాప్ ఆటో డ్రైవర్లకు అండగా ఆందోళన ఉధతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

వివాలో వైభవంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - పెదకాకాని : మండల పరిధిలోని నంబూరులోని వివా పాఠశాలలో గురువారం తెలుగుదనం ఉట్టిపడేలా గ్రామీణ నేపథ్యం ప్రతిబింభించేలా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగవల్లులు, గొబ్బెమ్మలు, గడ్డివాములు, దాన్యపు బస్తాలతో వివా పాఠశాల ప్రాంగణం సంక్రాంతి శోభ సంతరిం చుకుంది. వివా వివిఐటి సంస్థల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అరుణప్రియ దంపతులు భోగి మంటలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరయిన మాజీమంత్రి వర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ చిన్నారులను భోగిపండ్లతో ఆశీర్వదించారు. సాంప్రదాయ వస్త్రధారణతో అలరించిన చిన్నారులు, పల్లెసంబంరాలలో భాగమైన గోపూజ, పొంగళ్ళు, పతంగులు, ఊయలలు, జోడెద్దులబండి, కోడిపందాలతో సందడిచేసారు. సంక్రాంతి ప్రాముఖ్యము తెలియపరుస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హరిదాసు కీర్తనలు, సోదెమ్మ, బసవన్న, పిట్టలదొర వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల సాంప్రదాయ నత్యాలు, గీతాలాపనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్ టి. కమాండర్ కె.శ్రీని వాసరావు, ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్ సరళ, వివా, గుంటూరు క్యాంపస్ హెడ్ మమిళ్లపల్లి వేదవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమోద్‌కు వీల్‌ఛైర్ అందజేసిన సంస్థ నిర్వాహకులు

మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ వితరణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కండరాల వ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న మంగళగిరి మండలం ఆత్మకూరుకు చెందిన పాలపర్తి ప్రమోద్‌కు గన్నవరం మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ షిఫ్టింగ్గ్ వీల్ చైర్ అందజేసింది. ప్రమోద్ విజ్ఞాపన మేరకు మానవతా సంస్థ రూ.40 వేల విలువైన వీల్‌చైర్‌ను గురు వారం అందజేసింది. కంప్యూటర్ జాబ్ వర్క్ చేసుకునే ప్రమోద్ అనేక సంవత్సరాలుగా కండరాల వ్యాధితో మంచా నికి పరిమిత మయ్యాడు. ప్రస్తుతం వీల్ చైర్ అందించడంతో తనకు చాలా వరకు ఇబ్బంది తప్పిందని, తన పని సాఫీగా సాగేందుకు వీల్ చైర్ తోడ్పడుతుందని సంతోషం వ్యక్తం చేస్తూ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మానవతా సంస్థ అధ్యక్షులు మడుపల్లి బాల కృష్ణమూర్తి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. చనిపోయిన వారికి ఉచితంగా ఫ్రీజర్ బాక్స్ లు, మహా ప్రస్థానం వాహనాలు సమకూర్చుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను, ప్రభుత్వ ఆసుపత్రు లకు సిమెంట్ బెంచీలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మానవతా సంస్థ గన్నవరం శాఖ ప్రధాన కార్యదర్శి కర్రా వర ప్రసాద్, సహాయ కార్యదర్శి వీసం ప్రసాదరావు, సభ్యులు వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

హరిదాసు వేషధారణతో, ఎద్దుల బండి ఊరేగింపులో విద్యార్థులు

ఎల్ఎంహెచ్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని నాగులపాడు లయన్స్ మాంటిస్సోరి హైస్కూల్ (సిబిఎస్ఈ)లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో, కోలాటాలతో, హరిదాసు వేషధారణలతో, బ్యాండు ప్రదర్శనలతో, ఎద్దుల బండ్లను అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. రైతుల పండుగ అయిన సంక్రాంతి గుర్తుగా వ్యవసాయ పనిముట్లు, రైతు కష్టాన్ని తెలియజేసే విధంగా చేపట్టిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ప్రదర్శన అనంతరం పాఠశాలలో 5 సంవత్సరముల లోపు పిల్లలకు భోగి పళ్ళు పోశారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలు వేశారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ముద్దన నగరాజకుమారి అందరికీ ముందుగా భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గౌరవాధ్యక్షులు దాసరి శేషగిరిరావు, కమిటీ సభ్యులు అరవపల్లి కష్ణమూర్తి, ముద్దన రాఘవయ్య, ప్రిన్సిపాల్ కిరణ్ జోష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజె జూనియర్, డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలోని వి.జె జూనియర్, డిగ్రీ కళాశాలల్లో గురువారం మంగళగిరి రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. వి.జె డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పలువురు విద్యార్థినిలు ఉత్సాహంతో పాల్గొని రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి పండుగకు ముందే శోభ తీసు కొచ్చారు. అనం తరం వి.జె జూని యర్ కళాశాల ప్రాంగ ణంలో నిర్వహి ంచిన సాంస్కృ తిక కార్యక్ర మాలు తమాషా ఆటలలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.జె విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రెగడ రాజ శేఖర్ మాట్లాడుతూ కనుమరుగ వుతున్న తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించ డానికి సంక్రాంతి సంబరాలు అనే

కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామని చెప్పారు. విద్యార్థులకు చదువు, విజ్ఞానం మాత్రమే కాకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వాళ్లలో అంతర్గతంగా ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. మంగళగిరి రోటరీ క్లబ్ ప్రతినిధులు పి డి జి అన్నే రత్న ప్రభాకర్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాసరావు, సెక్రటరీ అందే మురళి, క్లబ్ ట్రైనర్ ఇసునూరి అనిల్ చక్రవర్తి సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలకు

బహుమతులు అందజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ గంజి లక్ష్మి బహుమతులు అందజేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అవ్వారు సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మాచర్ల తహసీల్దార్‌గా కిరణ్‌కుమార్

ప్రజాశక్తి- మాచర్ల
మాచర్ల తహసీల్దార్‌గా బందెల కిరణ్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న కిరణ్‌కుమార్.. బదిలీపై మాచర్ల తహసీల్దార్‌గా వచ్చారు. ఇప్పటి వరకు డిప్యూటీ తహసీల్దార్ బత్తుల వాణి ఇన్‌చార్జి తహసీల్దార్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

'తిరుపతి ఘటన దురదృష్టకరం'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
తిరుపతి తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతి చెందడం.. పలువురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలుకావడం దురదృష్టకరమని సామాజిక ఉద్యమ కార్యకర్త ఈదర గోపీచంద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఘటనకు టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు పూర్తి బాధ్యత వహించి పదవి నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు.

ఇళ్ల స్థలాలకు అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి- మాచర్ల రూరల్
ఇంటి స్థలం, ఇళ్లు లేని నిరుపేదల నుంచి సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతున్న శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 10న అర్జీలను స్వీకరిస్తున్నట్లు పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబూరావు గురువారం తెలిపారు. ఇంటి స్థలం లేనివారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తొలి ముస్లిం ఉపాధ్యాయిని ఫాతిమా బేగం

ప్రజాశక్తి -దాచేపల్లి
నగర పంచాయతీ పరిధి పల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మొట్టమొదటి ముస్లిం మహిళ టీచర్ ఫాతిమా బేగం జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. నాయకులు మాట్లాడుతూ 1931 సంవత్సరంలో జన్మించి ఉన్నతమైన విద్యను అభ్యసించి గౌరవప్రదమైన ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సంపాదించిన ముస్లిం మొట్టమొదటి మహిళా ఫాతిమా బేగం అన్నారు. మహిళలకు విద్య కావాలని, బాల్య వివాహాలు చేయొద్దని సావిత్రి జ్యోతిరావు పూలేతో కలిసి పనిచేసిన వ్యక్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బలహీన వర్గాల ఐక్యవేదిక సభ్యులు షేక్ షరీఫ్, పుల్లారావు, షేక్ సైదా వలి తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద బోధనలు ఆదర్శం

ప్రజాశక్తి- వెల్దుర్తి
స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మండాది గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో వివేకానంద సాహిత్యంపై పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రాజకుమారి మాట్లాడుతూ.. విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించే విధంగా స్వామి వివేకానంద సాహిత్యాన్ని పంపిణీ చేసి పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేయడం గొప్ప విషయమన్నారు. వివేకానంద బోధనలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి- మాచర్ల రూరల్
పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో బిగ్ ఫర్ ఎడ్యుకేషన్ వారు దత్తత తీసుకున్న 20 మంది విద్యార్థులకు గురువారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాటి భాస్కర్ బాబు మాట్లాడుతూ బిగ్ ఫర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల్లోని వందలాది పాఠశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రామారావు, షేక్ సకీనా తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లోని ఫిర్యాదులకు

సత్వర పరిష్కారం : జేసీ

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులపై త్వరితగతిన విచారణ జరిపి, పరిష్కరించాలని అధికారులకు సంయుక్త కలెక్టర్ సూరజ్ గనోరే ధనుంజయ్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులపై సమీక్షించారు. వచ్చిన వినతులపై చర్చించారు. న్యాయ స్థానం పరిధిలో ఉన్నవి మినహా.. పరిష్కారానికి వీలైనవన్నీ పరిశీలించి, అర్జీదారులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పలువురు తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మార్కుల సాధనకు స్టడీ మెటీరియల్ దోహదం

ప్రజాశక్తి - వినుకొండ
పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి నిపుణులతో తయారు చేసిన స్టడీ మెటీరియల్ దోహదపడుతుందని విద్యాశాఖాధికారులు, పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. గురువారం నడిగడ్డలోని బోడెపూడి హనుమయ్య, సుప్రభాత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారితో తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. వినుకొండ విశ్వ సాయి జూనియర్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ.. యడవల్లి సత్యనారాయణ శర్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా వీటిని పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ సయ్యద్ జఫ్రుల్లా మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతికి ఈ పుస్తకాలు ఎంతో సహకారాన్ని అందిస్తాయని చెప్పారు.

పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ
ప్రజాశక్తి-అచ్చంపేట
పదో తరగతి విద్యార్థులకు అచ్చంపేట మండల ఎస్టీయూ నాయకులు స్టడీ మెటీరియల్‌ను గురువారం అందజేశారు. మండలంలోని వేల్పూరు, పెదపాలెం, అచ్చంపేట, కేజీబీవీ, కోనూరు, కొండూరు ఉన్నత పాఠశాలలకు చెందిన 400 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కృష్ణ నాయక్, ఎస్.రాఘవ, కె.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

చిలకలూరిపేట : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను భారతరత్న ఇందిరా గాంధీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారిణి కె.లక్ష్మి చేతులమీదుగా వీటిని విద్యార్థులకు అందించారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆర్థిక కార్యదర్శి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వినుకొండ : స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 117 మంది విద్యార్థులకు అభిల్ కలాం, థెరిస్సా సేవా సొసైటీ వ్యవస్థాపకులు చందోలు నాగవాణి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

28 నుంచి రాష్ట్రస్థాయి ఎడ్ల పందేల పోటీలు

ప్రజాశక్తి- రెంటచింతల
ఫిబ్రవరి 2న జరగబోయే కానుక మాత తిరుణాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన రెంటచింతలలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 28 నుంచి రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సంబంధిత ఏర్పాట్లను గురువారం రైతు సంఘం నేతలు పరిశీలించారు. మైదానం చదును చేయడంతో పాటు ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను సమీక్షించారు. 300 అడుగుల పొడవు, 50 అడుగుల వెడల్పు ఉండే గ్రౌండ్ తీర్చిదిద్దుతున్నారు. 2004లో జనవరి 29న అర్ధాంతరంగా ఆగిపోయిన పోటీలను మళ్లీ 21 సంవత్సరాల తరువాత ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆరు రకాల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని.. ఒక్కో విభాగానికి తొమ్మిది రకాల బహుమతులు ఉంటాయని నిర్వాహకులు చెప్పారు. ఇప్పటికే రెండు రాష్ట్రాల్లోని ఎడ్ల పందాల్లో పాల్గొనే వారికి సమాచారం అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు దారుణం

ప్రజాశక్తి-సత్తెనపల్లి:
పార్లమెంటులో ఇటీవల కేంద్రమంత్రి అమిత్ షా.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త చుక్కా చంద్రపాల్ తెలిపారు. తక్షణమే ఆయన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమార్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కంకణాలపల్లి గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పాదాల వద్ద వినతి పత్రం ఉంచారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్, పీసీసీ కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, నకరికల్లు మండలం నాయకులు బొక్క చిన్న గురు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ బాషా, అంబేద్కర్ ప్రజాసంఘాల నాయకులు దావులూరి కోటేశ్వరరావు, బీసీ సెల్ నాయకులు మంగళపూరి శంకరరావు, సేవాదళ్ నాయకులు సిద్దల మోహన్ రావు, ముప్పాళ్ల మండలం నాయకులు కోట ఆనంద్, క్రోసూరు మండల నాయకులు కోటపాటి సాంబశివరావు, జెట్టి శేఖర్, షేక్ హైదర్, గుజ్జర్లపూడి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు విజ్ఞాన కేంద్రానికి విరాళం

ప్రజాశక్తి - యడ్లపాడు
కేతా సాధన జన్మదినం సందర్భంగా పల్నాడు విజ్ఞాన కేంద్రానికి చిన్నారి తల్లిదండ్రులు విజయ నాగవర్ధిని, రామబ్రహ్మం రూ.10వేలు విరాళంగా అందజేశారు. కేతా రామబ్రహ్మం ఎడ్లపాడులో జరిగే అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొనటమే కాక.. మన పల్నాడు విజ్ఞాన కేంద్రం వర్కింగ్ కమిటీకి అనుబంధంగా ఉన్న శరీర, నేత్ర అవయవ దాన సబ్ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. తమ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా విజ్ఞాన కేంద్రానికి సహాయం చేయడం.. మరింత మందికి ప్రోత్సాహకరంగా ఉంటుందని భావిస్తున్నట్లు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది.

'రజకుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా వ్యాఖ్యలు తగవు'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
ఓ టివి ఛానెల్ డిబేట్‌లో రచయిత చిట్టిబాబు.. 'ఆఫ్టాల్ చాకలోడు చెబితే రామాయణంలో రాముడు సీతమ్మను నిప్పుల్లో దూకమన్నాడ"ని రజకుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తూ, అహంకారంగా మాట్లాడం తగదని నేషనల్ దోబీ మహాసంఘ జాతీయ అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు అన్నారు. రచయిత చిట్టిబాబును వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ చిట్టిబాబు చేసిన వాఖ్యలు తక్షణమే వెనక్కు తీసుకోవాలని.. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన రజకులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రజక రాష్ట్ర నాయకులు బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ.. రజకులను చాకలి అని పిలవరాదని జిఓ ఉన్నప్పటికీ అహంకారంగా మాట్లాడడం చిట్టిబాబుకు తగదన్నారు. చిట్టిబాబు వ్యాఖ్యలను రజక యువజన నాయకులు ముటుకూరి మణికంఠ, దమ్మాటి మల్లికార్జునరావు, వి.శ్రీరాములు, ఇతర నాయకులు తీవ్రంగా ఖండించారు.

తిరుపతి దుర్ఘటన బాధ్యులకు కఠిన శిక్ష

- ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట
తిరుమల శ్రీవారి వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం వెళ్లిన భక్తులు తొక్కిసలాటలో మృతి చెందడం.. గాయాలపాలవడం దురదృష్టకరమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఘటనకు గల కారణాలు నిగ్గుతేల్చి, తప్పుచేసిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. తొక్కిసలాటలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందేలా స్థానిక వైద్యసిబ్బంది, టీటీడీ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

'పల్నాడు జిల్లా అభివృద్ధికి ఎంపీ విశేష కృషి'

ప్రజాశక్తి - విజయపురిసౌత్
పల్నాడు జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు విశేష కృషి చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారు నాయక్ అన్నారు. గురువారం ఆయన ఎంపీ లావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దారు నాయక్ మాట్లాడుతూ.. పల్నాడు జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులు దావుపల్లి-నాగార్జున సాగర్, కొండమోడు-పేరేచర్ల నేషనల్ హైవే లను తీసుకురావడంలో ఎంపీ కృషి ఎనలేనిదన్నారు. పిడుగురాళ్లలో మెడికల్ ఆసుపత్రి, తాళ్లపల్లిలో కేంద్రీయ విశ్వ విద్యాలయం, నాగార్జున సాగర్‌లో నూతన విమానాశ్రయంతో పాటు పల్నాడు ప్రజల దశాబ్దాల కళ వరికపూడి సెల్ ప్రాజెక్ట్ ను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

రహదారులపై వ్యర్థాలు వేస్తే ఉపేక్షించం

ప్రజాశక్తి- మాచర్ల రూరల్
మట్టి, భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై నిల్వ చేయవద్దని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు సూచించారు. గురువారం పట్టణంలోని పలు వార్డులలో రహదారుల పక్కన నిల్వ ఉంచిన భవన నిర్మాణ వ్యర్థాలను జెసిబితో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డులలో భవన నిర్మాణ దారులు నిర్మాణాల అనంతరం మిగిలిపోయిన వ్యర్థాలను రోడ్లపైనే వదిలేస్తున్నారని చెప్పారు. అవి రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతున్నాయన్నారు. ప్రజలు నిర్మాణాల సమయంలో ఇసుక, మట్టి, కంకర వంటి వాటిని రోడ్లపైన వేయరాదని హెచ్చరించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజా ఉన్నారు.

ఫార్మా విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత అవకాశాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నరసరావుపేటలోని ఏఎం రెడ్డి కాలేజీ ఆఫ్ ఫార్మసీలో ఫార్మా, హెల్త్ కేర్ విద్యార్థుల కోసం విదేశాలలో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలపై గురువారం ప్రత్యేక సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మా విద్యార్థుల కోసం విదేశీ విద్యలో ఉన్న ప్రత్యేక అవకాశాలపై బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవ భూషణ్‌రావు, ఏకో ఓవర్సీస్ ఛైర్మన్ నలబోతు రమేష్ పాల్గొన్నారు. ఐర్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా, యూరప్ వంటి దేశాలలో ఫార్మసీ రంగంలో ఉన్న అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
శుక్రవారం 10 జనవరి 2025

6, 7వ తేదీల్లో సైకాలజీ విభాగంలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సైకాలజీ విభాగంలో ఫిబ్రవరి 6, 7 తేదీలలో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ ఆచార్య టి.డి.విమల తెలిపారు. సదస్సుకు సంబంధించిన వివరాలతో కూడిన బ్రోచర్‌ను గురువారం వైస్ ఛాన్సలర్ ఆచార్య గంగాధరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ జాతీయ సదస్సు సమాజ అవసరాలు తీరేలా సమాజాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని ఆకాంక్షించారు. సదస్సు డైరెక్టర్ విమల మాట్లాడుతూ లిస్ట్రెస్, వ్యాకులత, డిప్రెషన్‌ను నిర్వహించడం.. సైకలాజికల్ క్యాపిటల్‌ను పెంపొందించడం.. అనే అంశంపై సదస్సు చేపడుతున్నట్లు వివరించారు. విభాగాధిపతి ఆచార్య జి.చెన్నారెడ్డి మాట్లాడుతూ జాతీయ సదస్సుకు పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో దినసరి ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ రూపొందించిన నూతన సంవత్సర వార్షిక క్యాలెండర్‌ను గురువారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఉద్యోగులంతా యూనివర్సిటీ అభివృద్ధికి సహాయ సహకారాలు, మంచి తోడ్పాటు అందించాలని కోరారు. రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి మాట్లాడుతూ దినసరి ఉద్యోగ సంఘం నాయకులు ఐక్యంగా పనిచేయాలని సూచించారు.

హౌసింగ్ కాలనీకి కుళాయిల ద్వారా నీటి సరఫరా

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలో ఇటీవల ఇళ్ల పట్టాలు ఇచ్చిన హౌసింగ్ కాలనీలో ప్రతి ఇంటికీ తాగునీటిని అందించేందుకు గురువారం శ్రీకారం చుట్టారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ.53 లక్షల వ్యయంతో కుళాయి కనెక్షన్లు ఇస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణు తెలిపారు. దుగ్గిరాల, చిలువూరు గ్రామాల్లోని కొత్త కాలనీల్లో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

పర్యాటక రంగంలో ఉజ్వల భవిష్యత్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

టూరిజం రంగాలలో నైపుణ్యాలు పెంపొందించుకున్న వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హ్యాపీ వెకేషన్స్ ఆర్గనైజేషన్ సీఈవో జి.మురళీకృష్ణ తెలిపారు. గురువారం వర్సిటీలోని టూరిజం అండ్ హాస్పిటలిటీ మేనేజ్మెంట్ విభాగం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటక ఆతిథ్య రంగాలలో ఉన్నటువంటి ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు వివరించారు.

ఉద్యోగ సంఘాల క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కొల్లిపర

సంఘటిత పోరాటాలతోనే విజయాలు సాధ్యమని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ 4 తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు హైమావతి అన్నారు. గురువారం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ప్రతాప్ రెడ్డి, ఈవోపీఆర్‌డీ భార్గవ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపు దుర్మార్గం : సిపిఎం

ప్రజాశక్తి-మంగళగిరి

వివిధ వడ్డనలు విధిస్తూ కరెంటు చార్జీలను పెంచిన విద్యుత్తు శాఖాధికారులు.. తిరిగి ప్రభుత్వానికి వత్తాసు పలకడాన్ని సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. విద్యుత్ చార్జీలు పెరగడానికి సర్దుబాటు చార్జీలు, సర్వీస్, సబ్ చార్జీలే ప్రధాన కారణమని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మంగళగిరి సిపిఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, పట్టణ నాయకులు వీసం జవహర్‌లాల్, రాజధాని నాయకులు ఎం.రవి, ఎం.బాలాజీ గురువారం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచార సమయంలో తాము అధికారంలోకి వస్తే విద్యుత్తు చార్జీలు పెంచబోమని చెప్పిన కూటమి నాయకులు.. ఇప్పుడు మాట తప్పారన్నారు. మంగళగిరి విద్యుత్ ఏడీఈ ఇటీవల నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. కరెంటు చార్జీలు పెరగలేదని, సర్ చార్జీలను మాత్రమే విధిస్తున్నామని చెప్పడం దుర్మార్గమన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలోనే ప్రజలపై మోయలేని భారం కూటమి ప్రభుత్వం మోపుతోందన్నారు. పెంచిన విద్యుత్ ధరలకు వ్యతిరేకంగా కరెంట్ బిల్లులను దగ్ధం చేసి రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ నాయకులు గురువారం పలువురు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ కమిటీ సభ్యులు కొదమల సైమన్ తదితరులు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ.

తాడేపల్లి రూరల్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు గురువారం లబ్ధిదారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పంపిణీ చేశారు. మొత్తం ఐదుగురు లబ్ధిదారులకు వీటిని అందించారు. కార్యక్రమంలో కుంచనపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, కుంచనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా, తోటకూర ప్రవీణ్, బొడ్డు మహేంద్ర, కొవ్వూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యఖర్చులకు ఆర్థిక సహాయం

తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన గుంపెన బాబు మనవరాలు అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వైద్య ఖర్చుల నిమిత్తం చిన్నారి తల్లిదండ్రులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అర్జీ అందజేశారు. ఈ విషయమై స్పందించిన మంత్రి నారా లోకేష్.. రూ.46,267ను వైద్య ఖర్చుల నిమిత్తం పంపించారు. ఈ నగదును గ్రామ టిడిపి నాయకులు ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఈపూరి బాబు, కాట్రగడ్డ మధుసూదన్‌రావు, మద్దినేని సుబ్రహ్మణ్యం, షేక్ నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న టీడీపీ నాయకులు

తెనాలి అభివృద్ధికి 'అన్నాబత్తుని' కృషి ఎనలేనిది

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి అభివృద్ధికి మాజీ మంత్రి దివంగత అన్నాబత్తుని సత్యనారాయణ చేసిన కృషి ఎనలేనిదని వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. స్థానిక ఎఎస్ఎన్ కళాశాల ప్రాంగణంలో గురువారం అన్నాబత్తుని వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని, నివాళు లర్పించారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన సత్యనారాయణ.. అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రముఖ రాజకీయవేత్తగా ఎదిగారని కొనియాడారు. తనదైన శైలిలో డెల్టా ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని.. నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రశంసలు పొందారని గుర్తు చేశారు. తండ్రికి తగ్గ తనయుడిగా అన్నాబత్తుని శివకుమార్ పేరు సంపాదించారని తెలిపారు. వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు గెడ్డటి సురేంద్ర, తెనాలి మున్సిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు పిల్లి ఉమా ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ

ప్రజాశక్తి-తెనాలి

పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్-2025 ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన ర్యాలీని చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక ప్రారంభించారు. పురపాలక సంఘ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ,.. మెయిన్ రోడ్, గాంధీ చౌక్ మీదగా శివాజీ చౌక్ వరకు కొనసాగింది. ప్లాస్టిక్ నిషేధిద్దాం.. ప్రపంచాన్ని సంరక్షిద్దాం., నలుగురు నడిచే దారిది.. చెత్త పోసే చోటు కాదు... అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి చెత్త సేకరణ జరుగుతోందని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. కమిషనర్ బి.శేషన్న మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే స్వచ్ఛత సాధ్యమని చెప్పారు. ముఖ్యంగా వ్యాపారులు కూడా సహకరించాలని కోరారు. కాలువలలో వ్యర్థాలను వేయరాదని, విధిగా డస్ట్ బిన్ ద్వారా చెత్త సేకరణ వాహనాలకు అందించాలని కోరారు. ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా పాటించాలన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-పెదనందిపాడు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా స్థానిక అశోక హైస్కూల్ విద్యార్థులకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల అనంతరం ఏర్పాటు చేసిన బహుమతి ప్రదాన సభలో ఎంఈఓ ముద్దన శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను వివరించారు. ముగ్గుల పోటీ విజేతలు హర్షిత, దివ్య, భాను శ్రీ, శ్రీలక్ష్మి, గీతికలకు బహుమతులు అందజేశారు.

తాడికొండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-తాడికొండ

నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తామని స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం తాడికొండ గ్రామంలోని చెంచుకాలనీ, ముస్లిం కాలనీ, పాత సినిమాహాల్ సెంటర్లో సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలోనూ సీసీ రహదారులు నిర్మిస్తామని చెప్పారు.

నేడు ప్రజాశక్తి భవన్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గం పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావుకు మద్దతుగా తాడేపల్లి పట్టణ పరిధిలోని ప్రజాశక్తి భవన్ లో శుక్రవారం సాయంత్రం 5.30 నిమిషాలకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి కార్మికులు, ఉద్యోగ , ఉపాధ్యాయులు, ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయ వాదులు తప్పక హాజరై, జయప్రదం చేయాలని సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు ఓ ప్రకటనలో కోరారు. లక్ష్మణరావుకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

నేడు పాంచజన్య శంఖుతీర్థం పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి నరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి వైకుంఠ దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సర్వసాధారణం. మంగళగిరి నరసింహ క్షేత్రంలో మరో ప్రత్యేకత ఉంది. 16వ దశాబ్దంలో తంజావూరు మహారాజు ప్రత్యేకంగా శంఖువును అందజేశారు. నాటి నుంచి ఏకాదశి పర్వదినం రోజున ఉత్తర ద్వార దర్శనంతో పాటు.. అప్పటి శంఖుతో ఇచ్చే తీర్థం కోసం భక్తులు బారులు తీరుతుంటారు. ఈ నేపథ్యంలో ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకున్నామని రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు. భక్తుల తాకిడి నేపథ్యంలో ఈనెల 11వ తేదీన కూడా శంఖుతీర్థం భక్తులకు అందజేస్తామని తెలిపారు.

'కార్మిక వర్గాన్ని విస్మరిస్తే బుద్ధి చెబుతాం'

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా ఏ ప్రభుత్వమైనా నిర్లక్ష్యం వహిస్తే, తగిన మూల్యం చెల్లించుకుంటారని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు హెచ్చరించారు. గురువారం తాడేపల్లి పట్టణ పరిధిలోని ఏసీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలను దుర్గాభవానీ, ఎం.శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ.. ఏసీసీ కార్మికుల సమస్యను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం, యాజమాన్యానికి అనుకూలంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. కార్మికుల సమస్యలను విస్మరించినందువల్లే.. గత వైసిపి ప్రభుత్వాన్ని శంకరగిరి మాన్యాలకు పంపించారని ఆయన గుర్తు చేశారు. తక్షణమే ఏసీసీ కార్మికుల సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో అగ్గయ్య, వల్లెపు బుజ్జి, ఉదయగిరి రమణ, వేముల రోజా, వేముల లక్ష్మి కూర్చొన్నారు.

ఉపాధ్యాయునికి ప్రశంసలు

ప్రజాశక్తి- పెదనందిపాడు

విజయవాడలో ఈ నెల 7, 8వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో పెదనందిపాడు మండలం గొరిజవోలుగుంటపాలెం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు గవిని శ్రీనివాసరావు ఉపాధ్యాయ విభాగంలో విజేతగా నిలిచారు. పాండిచ్చేరిలో ఈ నెల 21న జరగనున్న సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్-2025లో తాను రూపొందించిన విద్యుత్ అయస్కాంత తత్వం ప్రాజెక్టును ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ముద్దన శ్రీనివాసరావు, పి.జాకబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.రామకృష్ణ, ఇతర ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

భాష్యం మెయిన్ క్యాంపస్‌లో..

ప్రజాశక్తి-గుంటూరు : తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ అన్నారు. గురువారం భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రామకృష్ణ మాట్లాడుతూ చిన్ననాటి నుండి విద్యార్థులకు మన తెలుగు సంప్రదాయలు నేర్పించటం ద్వారా వారికి ఉన్నతమైన అభిప్రాయాలు ఏర్పడతాయని, అందుకోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు చిన్నారులకు భోగిపళ్లు పోసి, భోగిమంటలు వేశారు. అందమైన రంగవల్లుల అలంకరణ ఆహుతులను అలరించింది.

సుమేధా స్కూల్‌లో ..

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హై స్కూల్లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో రకరకాల ముగ్గులు, గొబ్బెమ్మలు, చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. స్కూల్‌డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటే తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవడంతో పాటు వాటిని ఆచరించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీ కళాశాలలో..

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల, ఇన్‌టెక్ గుంటూరు శాఖ సంయుక్తంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.కళాశాల ఆవరణలో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేవిధంగా విద్యార్థినులు వేసిన ముగ్గులు, బొమ్మల కొలువు, పతంగులు ఎగురవేసే పోటీలు, భోగిమంటలు సాంప్రదాయ వస్త్రధారణతో ఉత్సాహంగా పాల్గొన్నారు.డాక్టర్ టి. హేమలతాదేవి, ఎస్.శైలజ ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ సంబరాలలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రెటరీ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, గౌరవాధ్యక్షులు డాక్టర్ మన్నవ రాధాకష్ణ మూర్తి, హిందూ డిగ్రీ కళాశాల ఉపాధ్యక్షులు ఎస్.వి.ఎస్ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష, కల్చరల్ కమిటీ అధ్యాపకులు జి.ఇందిరాప్రియదర్శిని, వి.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి హైస్కూల్లో ..

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక రామిరెడ్డినగర్‌లోని గీతాంజలి హైస్కూల్లో గురువారం పాఠశాల ఆవరణలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్కూల్ డైరెక్టర్ షేక్.హుస్సేన్ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు రకరకాల ముగ్గులు, భోగి మంటలు గొబ్బెమ్మలు, చిన్నారులకు భోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు. విద్యార్థులు

పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ షేక్.షంషాబాద్‌భాను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

శ్రీపూజిత స్కూల్లో

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక పట్టాభిపురంలోని శ్రీపూజిత స్కూల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణను మామిడి ఆకులు, చెరుకు గడలు, అరటి స్థంబాలతో శోభాయమానంగా అలంకరించారు. బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. భోగిపళ్లు, గొబ్బిళ్లు, కోలాటం, హరిదాసు, గంగిరెద్దులాట మొదలైనవి ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి మాట్లాడుతూ సంక్రాంతి అంటే నూతన క్రాంతి అన్నారు. తెలుగువారికి ఎంతో ముఖ్యమైన పండుగ అని, దేశవిదేశాల్లోని తెలుగు వారంతా ఎంతో సాంప్రదాయంగా జరుపుకునే పండుగ అని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలిదశలోనే అడ్డుకోవాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

సచివాలయ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో భాధ్యతతో విధులు నిర్వహించాలని, రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలను తొలి దశలోనే అడ్డుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ కోబాల్ట్‌పేట, పట్టాభిపురం, తారకరామనగర్ ప్రాంతాల్లో పర్యటించి సచివాలయ కార్యదర్శులకు, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు స్థానికంగా ఎదుర్కొనే పారిశుధ్యం, వీదిదీపాలు, త్రాగునీటి సరఫరా సమస్యలపై సచివాలయ కార్యదర్శులు స్పందిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డిఈఈలు రమేష్ బాబు, శ్రీనివాస్, ఏసిపి రెహ్మాన్ పాల్గొన్నారు.

రెయిన్‌బో వేడుకల్లో ఎమ్మెల్యే రామాంజనేయులు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పిల్లల భవిష్యత్‌పై దృష్టి సారించాలని, టివిలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచి వారి భవిష్యత్‌కు పునాది వేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, పాఠశాల చైర్మన్ చిన్నం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

అక్షయ విద్యాలయంలో ..

ప్రజాశక్తి-ప్రత్తిపాడు : మండల కేంద్రంలోని అక్షయ విద్యాలయంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిధిగా ప్రత్తిపాడు ఎంపిడిఒ కె.శివపార్వతి హాజరయ్యారు. విద్యార్థులకు బోగిపళ్లుపోసి, వేడుకలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు పాడి పంటలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాక్షించారు. పంచా యతీ కార్యదర్శి షేక్.ఖాజా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎంపిడిఒ శివ పార్వతి, ఖాజాను పాఠశాల చైర్మన్ వెలగా రాఘవయ్యచౌదరి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ విద్యామిషన్ చైర్మన్ ఉప్పల రఘుబాబు, ప్రిన్సిపల్ సాగరజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు పురస్కారం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కళాశాల లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ .కే. మస్తానమ్మకు న్యూఢిల్లీలోని కేటీకే ఔట్ స్టాండింగ్ ఆన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ లిభారత శిక్ష గౌరవ పురస్కార్ అవార్డును అందజేసింది. ఫార్మసీ విద్యారంగంలో గత 17 సంవత్సరాలు నుండి మస్తానమ్మ చేసిన విద్యాభివృద్ధికి అవార్డు ఇవ్వడం జరిగిందని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. ప్రమీలారాణి తెలిపారు. డాక్టర్ మస్తానమ్మ ఇప్పటివరకు 70కి పైగా స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్ వంటి ప్రతిష్టాత్మక జర్నల్స్‌లో పరిశోధన పత్రాలను ప్రచురించారు. 2 పేటెంట్ హక్కులు తన పరిశోధనలో నమోదు కాగా, 6 రాష్ట్ర, జాతీయస్థాయి అవార్డులను ఇప్పటి వరకు ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.గంగాధర రావు అధ్యాప కులు డాక్టర్ డి. రవిశంకర్ రెడ్డి, డాక్టర్ యు. అన్నపూర్ణ, డాక్టర్ కే. సుజన, డాక్టర్ పి. రవి, డాక్టర్ కే. విజయ్ కిషోర్, డాక్టర్ గాయత్రి రమ్య, మస్తానమ్మకు అభినందనలు తెలియజేశారు.

మాతృభాష ద్వారానే ధారణాశక్తి సాధ్యం

డాక్టర్ మేడసాని మోహన్‌ని సన్మానిస్తున్న విజ్ఞాన్స్ డీన్లు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థుల్లో మాతృభాష ద్వారానే ధారణాశక్తి అభివృద్ధి చెందుతుందని పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమంలో డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను మనసా, వాచా, కర్మణ గ్రహించాలన్నారు. విద్యార్థులందరూ చదువుల సారాంశాన్ని గ్రహించాలని, చదివేకొద్దీ జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. జ్ఞానంతో సమానమైన ఐశ్వర్యం లేదన్నారు. విద్యార్థులు నిరంతరం చదువుతూ ఉండాలని, ఎప్పటికప్పుడు విశ్లేషణ చేసుకోవాలన్నారు. జీవితంలో ఒత్తిడిని అధిగమిస్తేనే మీ భవిష్యత్తు బంగారంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం

నాలుగోరోజుకు అంగన్వాడీ దీక్షలు - పలువురు మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్వాడీల సమస్యలు పరిశీలించాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే దీక్షలు గురువారంతో నాలుగో రోజుకు చేరుకు న్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాంధీ రామ్మోహన్‌రావు ప్రారం భించి, మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందికి గురిఅవుతున్నారని అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి దీప్తి మనోజా మాట్లాడుతూ హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వకపోవడం వల్ల అంగన్వాడీల పని కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 105 సెంటర్లు ఖాళీగా ఉండటం వల్ల అంగన్వాడీ లక్ష్యాలు నెరవేరట్లే దన్నారు. సమస్యలు పరిశీలించాల్సిన ప్రభుత్వ ము, అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నా

మాట్లాడుతున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకులు

రన్నారు. సమస్యల పరిష్కరించాలని అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చినా కనీసం స్పందన లేకపోవడం వలనే ఆందోళనకు దిగాల్సి వచ్చిందన్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరస స్తూ, స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి జనవరి 10వ తేదీన జరిగే కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల నుండి వర్కర్లు హెల్పర్లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు జరిగిన సమావేశానికి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏవియన్ కుమారి అధ్యక్షత వహించింది. దీక్షలకు మద్దతుగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి బి.ముత్యాలరావు, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వి.వి.కె.సురేష్, ఎల్ఐసి యూనియన్ మచిలీ పట్నం డివిజన్ నాయకురాలు మధుబాల, అంగన్వాడి యూనియన్ నాయకులు కె.పద్మ, ఎస్.కె.బీబీ, చిన్న వెంకాయమ్మ, లక్ష్మీ, షేక్.బాజీ, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దండా లక్ష్మీనారాయణ, వై.నేతాజి, చింతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.